CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 61 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట శుక్రవారం 7 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 61 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA FRI 7 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన.. వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ఠ రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పాలసీ లోపాల వల్లే ఘోరాలు**

కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

**కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్పైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

**పటిష్ఠమైన వ్యవస్థ అవసరం**

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే

వివరాలు 2లో..

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం



పాచిపెంట: పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ప్రమాదం చోటు చేసుకుంది . విశాఖ నుంచి జయపుర వెళు _న్న ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. ఉదయం 7.45 గంటలకు ఆంధ్రా-ఒడిశా ఘాట్ రోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో ఐదుగురు ప్రయాణికులు న్నారు. ఇంజిన్‌లో

వివరాలు 2లో..

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది



- మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక
- దేశ ప్రధానితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడిందని వ్యాఖ్య
- ఈరోజు అలాంటి పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందన్న ప్రియాంక గాంధీ

వివరాలు 2లో..




## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హెూంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో'

వివరాలు 2లో..

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు.. విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు
- ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు
- అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం
- నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం
- షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన

వివరాలు 2లో..

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



వివరాలు 2లో..

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్.. డిప్యూటీ సీఎంకు చేదు అనుభవం



- బీహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి
- సాయంత్రం 5 గంటల వరకు 60.13 శాతం ఓటింగ్ నమోదు
- తొలి దశలో 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి
- లఖిసరాయ్ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత
- ఈ నెల11న రెండో దశ పోలింగ్.. 14న ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో రూ. 11.14 కోట్ల ఆస్తుల అటాచ్
- రైనాకు చెందిన రూ. 6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్స్ జప్తు
- ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి సీజ్
- 1XBet యాప్‌ను ప్రమోట్ చేసినందుకు ఈడీ చర్యలు
- మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు



భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) భారీ షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వారిద్దరికీ చెందిన రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టవిరుద్ధమైన ఆఫ్‌షోర్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇ్‌దీవ్%, దాని అనుబంధ బ్రాండ్లపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అటాచ్ చేసిన ఆస్తులలో సురేశ్ రైనా

వివరాలు 2లో..

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది



- మోదీ యువతకు ఉద్యోగాల బదులు డేటా మత్తు ఇస్తునారన్న రాహుల్ గాంధీ
- సోషల్ మీడియాను '21వ శతాబ్దపు మత్తు'గా అభివర్ణన
- భారత యువత ఉద్యోగాలను చైనాకు తరలించారని ఆరోపణ
- నితీశ్ కుమార్ రిమోట్ కంట్రోల్ ప్రధాని చేతిలో ఉందన్న రాహుల్
- ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని యువతకు పిలుపు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు

వివరాలు 2లో..

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ఇమ్రాన్ ఖాన్ తీవ్ర విమర్శలు
- మునీర్‌ను అత్యంత క్రూరమైన నియంత, మానసిక రోగిగా అభివర్ణన
- అధికార దాహంతో మునీర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ
- షెహబాజ్ షరీఫ్ కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరపబోమని వెల్లడి
- తన భార్యను ఏకాంత నిర్బంధంలో ఉంచి వేధిస్తున్నారని ఆవేదన



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత

వివరాలు 2లో..

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
- మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
- కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం



ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది.

వివరాలు 2లో..




# రేవంత్ కి ఏమైంది.... లాజిక్ మిస్ ?

తెలంగాణా ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ గా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డికి ఏమైంది అని ఒక చర్చ సాగుతోంది. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఆయన చేస్తున్న ప్రసంగాలు కానీ ప్రత్యర్థుల మీద ఆయన చేస్తున్న విమర్శలు కానీ ఆవేశాన్ని ఎందుకో బయటపెడుతున్నాయి. విమర్శలు చేసినా లేక తన వాదనను బలంగా వినిపించాలన్నా తర్కం అన్నది ఒకటి ఉంటుంది. రేవంత్ రెడ్డి అయితే తర్కానికి దూరంగా ఎపుడూ స్టేట్మెంట్స్ ఇచ్చిన దాఖలాలు లేవు, అలాగే ఆవేశంతో ఆయన ప్రసంగాలు చేస్తారు కానీ పరిమితులు కూడా ఉంటాయి. కానీ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మాత్రం ఎందుకో రేవంత్ రెడ్డి విషయం మీద ఒక చర్చకు తావిస్తోంది. ఎందుకు ఏమిటి అన్న మాటలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి.

**కాంగ్రెస్ అంటేనే ముస్లిం :**

ఇదేమి స్టేట్మెంట్ అన్నది అంతా అంటున్న మాట. ఆయన ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ముస్లిం అన్నారు, అంతటితో ఆగకుండా ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని కూడా అన్నారు. రైమింగ్ బాగున్నా టైమింగ్ లాజిక్ ఈ స్టేట్మెంట్ కి ఎంత మేరకు ఉంది అన్నదే ఇపుడు అంతా ఆలోచిస్తున్నది. నిజానికి ఇది అర్థం లేని ప్రకటన అలాగే అర్థం లేని వాదనగానే అంతా చూస్తున్నారు. ఈ రకంగా ప్రకటనలు ఇవ్వడం వల్లనే బీజేపీకి భారీగా పొలిటికల్ స్కోప్ ఇచ్చేందుకు అవకాశం ఉంటోంది అని కూడా అంటున్నారు.

**సెక్యూలర్ కి అర్థం :**

ఇదే సభలో రేవంత్ మరో మాట అన్నారు. తాను మొదటి నుంచి సెక్యులర్ అని. మరి సెక్యులర్ అంటే అన్ని మతాలను ఒక్కలా సమానంగా చూడడం కదా అని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ అంటే ముస్లిం అని ఒక మతం గురించి అంత బాహాటంగా చెబుతూ మాట్లాడితే సెక్యులర్ కి అర్థం ఏమి ఉంటుంది అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇలాంటివి అంతా అంటూ ఉంటారు, వింటూ ఉంటారు, కానీ అవి హద్దులు దాటితేనే రాజకీయంగానే కాదు శతాధిక చరిత్ర కలిగిన పార్టీకి కూడా ఇబ్బందులు వస్తాయని గుర్తు చేస్తున్నాయి. కాంగ్రెస్ అంటే కుల మత వర్గ వర్ణ భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకునే రాజకీయ పార్టీ అని సీఎం హోదాలో చెబితే ఎంత బాగుండది అని అంటున్నారు.

**బీజేపీకే ప్లస్ :**

ఎలా అంటే ఇప్పటికే దేశంలో చూసుకుంటే బీజేపీ మెజారిటీ వర్గం అంటూ హిందూ ఓట్లను కన్సాలిడేట్ చేస్తూ వస్తోంది. అది దేశంలో అనేక ఎన్నికల్లో బయటపడుతోంది. గతానికి భిన్నమైన వాతావరణం ఇది. ఇపుడు తెలంగాణాలో ఎదగాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో వారి ఆలోచనలు వారి వ్యూహాలు ఎపుడూ పదునుగా ఉంటాయి. అటువంటి నేపథ్యంలో వారికి అవకాశాలు ఇచ్చేలా ఈ విధంగా ప్రకటనలు ఇస్తే సహజంగానే మరో వర్గాన్ని బీజేపీ బాగా దగ్గరకు తీస్తుంది. వారి మదిలో కూడా కొత్త ఆలోచనలు పుట్టేలా ఈ ప్రకటనలు ఉంటాయి అని అంటున్నారు.

**బూమరాంగ్ అవుతాయి :**

ఎన్నికల్లో ఎన్నో చెబుతూ ఉంటారు, ఓట్లను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నాయకులు కానీ పార్టీలు కానీ ప్రకటనలు ఇవ్వడం కానీ విమర్శలు చేయడం కానీ జరుగుతూ ఉంటుంది. అయితే కీలకమైన స్థానాల్లో ఉన్న వారు ఇచ్చే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. వారు ఏ మాత్రం తడబడినా కూడా ఏకంగా ఆయా పార్టీలకే ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. అందుకే ఇపుడు రేవంత్ రెడ్డి స్టేట్మెంట్ మీద భిన్నంగా స్పందన వస్తోంది. నిజానికి ఫలానా వర్గానికి తాము ఎంతో చేశామని చెప్పడంలో తప్పు లేదు, కానీ వారే పార్టీ వారితోనే మేము అన్నట్లుగా ఇచ్చే ప్రకటనల వల్ల లాభం లేకపోగా బూమరాంగ్ అవుతుందని అంటున్నారు. రాజకీయంగా వ్యూహాలతో పాటు ఎక్కడ ఎపుడు ఎలా మాట్లాడాలో తెలిసిన రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల వేళ మాత్రం ఎందుకో తడబడుతున్నారని పొరబడుతున్నారని వ్యాఖ్యానాలు అయితే వినిపిస్తున్నాయి. సరే ఇంతలా ఒక వర్గాన్ని సొంతం చేసుకుని ఆయన ఇచ్చిన ఆ స్టేట్మెంట్ వల్ల ఫలితం సానుకూలం అయితే ఫరవాలేదు, కానీ ఏ మాత్రం రివర్స్ అయితే మాత్రం అపుడు దాని ప్రభావం ఏమిటి దాని మూల్యం ఎంత అన్నది తెలుస్తుంది అని అంటున్నారు.

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు..

# విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్–జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3–4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈ–మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటాయోనన్న ఆసక్తి నెలకొంది.

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది

తన తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారని, ఆయనను నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తనకు పది, పన్నెండేళ్ల వయస్సు ఉన్నప్పుడు అమేథిలో ఒక మహిళ తన తండ్రిని నిలదీసిందని గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి అయ్యాక తమకు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని, మీరు ఇంకా దానిని అమలు చేయలేదని, కాబట్టి మీకు ఓటు వేయబోమని ఒక మహిళ నిలదీసిందని తెలిపారు. ఒక దేశ ప్రధానమంత్రితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడారని అన్నారు. రాజీవ్ గాంధీతో అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదని అన్నారు. కానీ ఈ రోజు ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు హక్కుల గురించి మాట్లాడితే పోలీసులు కొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. అవసరమైతే అధికారులు మీ నోరు కూడా మూయిస్తారని, కానీ ఆ రోజుల్లో అలా లేదని పేర్కొన్నారు. మన దేశ రాజకీయాలకు మహాత్మాగాంధీ పునాది వేశారని, అందులో ప్రజలే సుప్రీం అని వెల్లడించారు. బీహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందని జోస్యం చెప్పారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- మొదటి పేజి తరువాయి

పేరు మీద ఉన్న రూ. 6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి ఉన్నాయని వివరించారు. దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. 1%ఇదీవ్% అనుబంధ సంస్థలను ప్రమోట్ చేసేందుకు రైనా, ధవన్‌లు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ప్రమోషన్ల కోసం వారికి అందిన చెల్లింపులను, వాటి అక్రమ మూలాలను దాచిపెట్టేందుకు క్లిష్టమైన విదేశీ లావాదేవీల ద్వారా మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ సొమ్మును బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా 1xBet దేశవ్యాప్తంగా 6,000కు పైగా అకౌంట్ల ద్వారా భారీ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు ఈడీ కనుగొంది. వినియోగదారుల నుంచి సేకరించిన నిధులను సరైన కేవైసీ లేకుండా పలు పేమెంట్ గేట్‌వేల ద్వారా మళ్లించి, నిధుల మూలాలను మరుగుపరిచినట్లు వెల్లడైంది. నాలుగు పేమెంట్ గేట్‌వేలపై జరిపిన సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని, 60 బ్యాంకు ఖాతాల్లోని రూ. 4 కోట్లకు పైగా నిధులను ఫ్రీజ్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు రూ. 1,000 కోట్లకు పైగా మనీ లాండరింగ్ జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈడీ కీలక సూచనలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సున్నితమైన బ్యాంక్ ఖాతా వివరాలను గుర్తుతెలియని సంస్థలతో పంచుకోవద్దని కోరింది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించినట్లు తేలితే మనీ లాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూూ%) కింద ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు.

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు. మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు.

తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని తేల్చి చెప్పారు.

**షెహబాజ్‌తో చర్చలు లేవు**

ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు.

షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతో గానీ, సైనిక నాయకత్వంతో గానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు. "సమాధానం చెప్పే ముందు అనుమతి తీసుకునే ప్రధాని ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వంతో మాట్లాడటం వృథా" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో చర్చలకు ప్రయత్నించిన ప్రతిసారీ అణచివేత మరింత పెరిగిందని, అందువల్ల చర్చలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

# బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్..

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో, తొలి దశలో భాగంగా 121 నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. మిగిలిన స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**డిప్యూటీ సీఎం కారుపై దాడికి యత్నం**

తొలి విడత పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే ముగిసినప్పటికీ, లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు.

లఖిసరాయ్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కొందరు వ్యక్తులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనంపై చెప్పులు, పేడ విసిరి, 'ముర్దాబాద్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన వాహనం ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒక్క ఘటన మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది

- మొదటి పేజి తరువాయి

మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్నియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. "ఆయన మీ ఉపాధిని తీసివేసి చైనాకు ఇచ్చానని మీకు చెప్పరు. బీహార్ యువతను కార్మికులుగా మార్చేశారు" అని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో బీహార్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అదే సమయంలో కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, విశ్వవిద్యాలయాల నిర్మాణం, ప్రపంచ స్థాయి నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించి బీహార్ విద్యా వైభవాన్ని తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. "మేము మీ జేబుల్లో డబ్బు పెట్టాలనుకుంటున్నాం, బిలియనీర్ల జేబుల్లో కాదు" అని రాహుల్ స్పష్టం చేశారు. తమ మహాఘట్‌బంధన్ ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (%ూూూ%) ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది.

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం

- మొదటి పేజి తరువాయి

పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు దిగిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలార్పారు

**ఘటనపై మంత్రి సంధ్యారాణి ఆరా**

బస్సు ప్రమాదంపై అధికారులను అడిగి మంత్రి సంధ్యారాణి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద విషయం తెలియగానే ఆమె ఘటనాస్థలికి అగ్నిమాపక వాహనాన్ని పంపారు. ఘటనపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదించాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మంత్రికి అధికారులు తెలిపారు.

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని మంత్రికి ఎస్పీ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ సంయుక్తంగా డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- మొదటి పేజి తరువాయి

అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నగరాల్లో డంపింగ్ యార్డ్‌లు లేకుండా కమిషనర్ పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొత్త ప్రయోగం..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 06.**

ఘన వ్యర్థాలను పర్యావరణహితంగా నిర్వహించడానికి, నగరాల్లో డంపింగ్ యార్డ్ లు లేకుండా చేయడానికి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు దోహదపడతాయని తమిళనాడు మునిసిపల్ శాఖ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్(డిఎంఏ) పి.మధుసూదన్ రెడ్డి అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్టడీ టూర్ లో భాగంగా గురువారం తమిళనాడు మున్సిపల్ విభాగం నుండి గుంటూరు వచ్చిన డిఎంఏ, మదురై కార్పోరేషన్ కమిషనర్ చిత్ర విజయన్, హోసూర్ కార్పోరేషన్ ఈఈ విక్టర్ జ్ఞానరాజ్, ఏఈ (డిఎంఏ) రవి చంద్రన్ లు గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, గుంటూరు నగరంలోని ఎంఆర్ఎఫ్, వెట్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత ప్లాంట్ సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏపి మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగం, విక్రయాలు, వ్యర్థాల నుండి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంట్ నిర్వహణలో వ్యర్థాల తరలింపుకు గుంటూరు నగరపాలక సంస్థ నోడల్ కార్పోరేషన్ గా ఉండి, ప్రతి రోజు షుమారు 4 వందల టన్నుల వ్యర్థాలను పంపుతున్నామన్నారు. దీని వలన గుంటూరు నగరంలో ఎక్కడా డంపింగ్ యార్డ్ లు లేకుండా వీలు పడుతుందన్నారు. అలాగే ఏటుకూరు రోడ్ లో వెట్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్ ద్వారా ఘన వ్యర్థాలను నిర్దేశిత ఎన్జీటి గైడ్ లైన్స్ మేరకు నిర్వహణ చేస్తున్నామని తెలిపారు. అనంతరం డిఎంఏ బృందం జిందాల్ ప్లాంట్ లోని టిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టం, సిబ్బంది, డీసిఎస్ కంట్రోల్ రూమ్ లు, వాటి పనితీరును అడిగి తెలుసుకొని, ప్లాంట్ కెపాసిటి, ప్రస్తుతం వస్తున్న వ్యర్థాలు, పంపుతున్న మునిసిపాలిటీలు, రోజువారీ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వ్యర్థాల నిర్వహణ వంటి సమగ్ర వివరాలతో డాక్యుమెంట్ అందించాలని కోరారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో డిఎంఏ బృందం, నగర కమిషనర్ మొక్కలు నాటారు. పర్యటనలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, జిందాల్ ప్లాంట్ ఏపి ప్రెసిడెంట్ ఎంవీ చారి బృందం పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి అనే వ్యక్తి వైసిపి పార్టీ మన రాష్ట్రానికి ఎంత ప్రమాదమో ప్రజలు తెలుసుకున్నారు?? రాచకొండ లక్ష్మయ్య..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 06.**

జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి.. వైసీపీ అనే పార్టీ, మన రాష్ట్రానికి ఎంత ప్రమాదమో, మరోసారి రుజువైంది. చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారు అంటూ, రెండు రోజుల క్రితం జగన్మోహన్ రెడ్డి డ్రామా ఆడించాడు. దళితులని రెచ్చగొట్టే ప్రయత్నం చేసాడు. మాజీ మంత్రి, వైసీపీ నేత నారాయణ స్వామి అనుచరుడైన దేవళంపేట వైసీపీ సర్పంచ్ గోవిందయ్యతో నాటకం ఆడించారు. చివరకు పోలీసుల విచారణలో ఆ అంబేద్కర్ విగ్రహం తగలబెట్టింది వైసీపీ సర్పంచ్ గోవిందయ్యే అని తేలింది. ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ లో మొత్తం బాగోతం బట్టబయలు అయ్యింది. పోలీసులు వైసీపీ ముఠాని అరెస్ట్ చేయడంతో, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గప్ చుప్ అయిపోయాడు. జగన్మోహన్ రెడ్డి గుర్తు పెట్టుకో. నువ్వు అవమానించింది అంబేద్కర్ ని.. ఆంధ్రప్రదేశ్ నీ నీచాన్ని ఎప్పటికీ ప్రజలు మర్చిపోరు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# అన్నా క్యాంటీన్ల ద్వార ప్రజలు వాళ్ళ జీవన ప్రమాణాలను పెంచుకోవాలి..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 06.**



అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం అనేది అన్ని దానాల్లో కల్లా శ్రేష్ఠమని ప్రముఖ విద్యావేత్త, గుంటూరు వాస్తవ్యులు ప్రస్తుత అమెరికన్ పౌరసత్వం కలిగిన వెంకట్ ఇక్కుర్తి ఐ.వి.యల్.యన్ శర్మ తెలిపారు. గురువారం మధ్యాన్నం ఆయన నగరంలోని అమరావతి రోడ్డులోని ఐ.డి హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ని సందర్శించి భోజనం చేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద ప్రజలను ద్రుష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నదానం అనేది అన్ని దానాల్లో కల్లా శ్రేష్ఠమని చెబుతూ, ఈ బృహత్ కార్యక్రమాన్ని అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలియజేసారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చినటువంటి బిక్షాటనను నిషేదించటం వలన, వాళ్ళు అందరు చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకొని, అన్నా క్యాంటీన్ల ద్వార వాళ్ళ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని ఆయన హితవు పలికారు. టి.టి.డిలో ఉన్న అన్నదాన పథకంల, దాతలు మరియు యన్.ఆర్.ఐ లు ఈ పథకానికి కూడా చేయుతనివాలని, దానికి తన వంతు కృషి గా అమెరికాలోని యన్.ఆర్.ఐ స్నేహితుల తో మాట్లాడుతాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో అన్న క్యాంటీన్ నిర్వాహకులు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, తధితరులు పాల్గొన్నారు.

# రహదారులకు మహర్దశ

**4.75 కోట్ల నగదుతో రహదారి నిర్మాణం.**

**రహదారి శంకుస్థాపన చేసిన గొట్టిపాటి.**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.**







**బల్లికురవ పెన్ పవర్ నవంబర్ 6**

స్థానిక బల్లికురవ మండల పరిధిలోని కొత్తూరు గ్రామం నందు గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.4.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కొప్పెరపాడు - జమ్మలమడక బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం ద్వారా గ్రామాల మధ్య రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడటంతో పాటు రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించే వీలు కలుగుతుందని మంత్రి గొట్టిపాటి అన్నారు అనంతరం కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ గోడౌన్‌లో ఎరువుల నిల్వలను పరిశీలించి రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో, స్థానిక నాయకులతో మంత్రి సమావేశమై గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై పుట్టినరోజు కేక్ కట్ చేసి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం టీడీపీ జెండాలతో, నినాదాలతో ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ : కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా టీడీపీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన సేవలు పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, జనసేన, బీజేపీ కూటమి నేతలు, మండల అధ్యక్షులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచారు.




# గుంటూరు పశ్చిమలో 3.16 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి




**పెన్ పవర్, గుంటూరు:నవంబర్ 6,**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.3 కోట్లు 16 లక్షల 27 వేల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి , మేయర్ కోవెలమూడి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ .. గుంటూరు శ్రీనివాసరావుపేట వంటి లోతట్టు ప్రాంతాల్లో వర్షాకాలం సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైన్లు మెరుగుపరచాలని ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మేము కృషి చేస్తున్నాం. స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించటం జరిగింది. అయితే కొన్ని కారణాల వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ఆలస్యమయ్యాయి. గుంటూరు నగరాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజ్ వ్యవస్థ సుస్థిరత, రోడ్ల సదుపాయాల పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేస్తున్నారు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 19,20,21,22,24 డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గుంటూరు 21 డివిజన్ లోని కోదండ రామయ్య నగర్ 3వ మరియు 4వ లైన్ ఎక్స్‌టెన్షన్ క్రాస్ రోడ్ వద్ద రూ. 36 లక్షలతో సిసి డ్రెయిన్ మరియు సీసీ రోడ్ల నిర్మాణం. గుంటూరు 24 డివిజన్ లోని చుట్టుగుంట చెరువు నుండి పీకలవాగు వరకు జిటి రోడ్డు ఉత్తరం వైపునకు రూ.125 లక్షలతో డ్రెయిన్ నిర్మాణం. గుంటూరు 19 డివిజన్ లోని నల్లచెరువు మెయిన్ రోడ్ నుండి 3వ క్రాస్ రోడ్ వరకు నల్లచెరువు 15వ లేన్ వద్ద రూ 38.00 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం. గుంటూరు 20 డివిజన్ లోని కొబ్బరితోట అంతర్గత రోడ్లకు రూ . 42.00 లక్షలతో కచ్చా డ్రెయిన్, బాక్స్ కల్వర్టులు మరియు వెట్ మిక్స్ రోడ్ల నిర్మాణం. గుంటూరు 22 డివిజన్ లోని శ్రీనివాసరావు తోట 6వ లైన్ నుండి 60 అడుగుల రోడ్డు (అచ్చయ్య దాబా సెంటర్ నుండి 60 అడుగుల రోడ్డు) వరకు రూ. 41.00 లక్షలతో ఆర్ సిసి డ్రెయిన్లు మరియు కల్వర్టుల నిర్మాణం. మొత్తం: 3.16 కోట్లు.



# బాపట్ల నియోజకవర్గం నందిరాజుతోట గ్రామంలో భక్తిమయంగా అయ్యప్ప స్వామి పడి పూజా, సద్ది కార్యక్రమం





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 6**

బాపట్ల నందిరాజు తోట శివాలయంలో మరీదు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు గురు స్వాముల ఆధ్వర్యంలో ఈరోజు భక్తి పరవశంతో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమం బాపట్ల ఐ న్యూస్ పరిశా వెంకట్ పాల్గొని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవాని, శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి సేవలో తరిశారు. ఈ సందర్భంగా బాపట్ల ఐ న్యూస్ రిపోర్టర్ పరిశా వెంకట్ స్వయంగా స్వాములందరికీ సద్ది కార్యక్రమం ఏర్పాటు చేసి సేవాభావాన్ని ప్రదర్శించారు. పాల్గొన్న స్వాములు ఆయన భక్తిని ప్రశంసించి, అయ్యప్ప స్వామి దయ, దివ్య కృప ఎల్లప్పుడూ వెంకట్ పై ఉండాలని ఆశీర్వదించారు. పడి పూజా, సద్ది సేవలతో ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగి, భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నందిరాజుతోట గ్రామ పెద్దలు మరియు అయ్యప్ప భజన భక్తి బృందం పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 6**

నిరుపేదలకు నిత్యావసర సరుకులను డైలీ బ్రెడ్ మిషన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతినెలా పంపిణీ చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు జిడుగు రాజరత్నం అన్నారు.కర్లపాలెం మండలం లోని యాజలి పంచాయతీ పరిధిలో గల అక్కిరాజు దిబ్బ కాలనిలో నివసిస్తున్న నిరుపేదలకు గురువారం సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజరత్నం నిత్యావసర సరుకుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ముక్కాల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లపాడు పరిధిలో ఆన్లైన్ వ్యభిచారం... మహిళ అరెస్ట్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 06 :**

ఎడ్లపాడు : చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బానాయుడు నేతృత్వంలో పోలీసులు ఈరోజు ఉదయం ఎడ్లపాడు పరిధిలో ఆన్లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు.పసుమర్రు గ్రామంలో అద్దె ఇంటిలో ఈ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి మహిళను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బానాయుడు మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో వ్యభిచారం,కోడి పందాలు, కోతముక్కలు వంటి అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్య కలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం

## మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం నడుం బిగిద్దాం

## పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపిఎస్

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీ - విద్యార్థులకు మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు మాట్లాడుతూ : యువతను డ్రగ్స్ వంటి వ్యసనాల నుండి కాపాడటం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబం, సమాజం, దేశానికీ హానికరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, వారు గంజాయి, మత్తు పదార్థాల వలలో పడకుండా నివారించేందుకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వారు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి, వారి సేవలను పోలీసు శాఖ వినియోగించుకుంటుందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ప్రవర్తన, నడవడికపై ఉపాధ్యాయులు -తల్లిదండ్రులు నిశితంగా గమనించాలని సూచించారు. 15-30 సంవత్సరాల యువత ఎక్కువగా వ్యసనాలకు గురవుతున్నారని, వారు మత్తు పదార్థాల కారణంగా నేరాల దిశగా వెళ్లి తమ భవిష్యత్తును చీకటిలో నెట్టుకుంటున్నారని



హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా వల్ల ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలను విద్యార్థులకు వివరించారు. యువతలో క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి లేదా మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగించినా వెంటనే సమీప పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. (ఎన్ డి



పి ఎస్) చట్టం ప్రకారం మాదకద్రవ్యాలను పండించడం, కొనడం, అమ్మడం, వినియోగించడం చేసినవారికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని, బెయిల్ కూడా కష్టతరమని పేర్కొన్నారు. విద్యార్థులందరూ మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన పెంచుకొని, వాటి వలలో పడకుండా దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో చురుకుగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థ జవాబుదారీగా ఉండాలి...ఎమ్మెల్యే నసీర్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 06.**

సచివాలయ వ్యవస్థ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ లోని 9వ సచివాలయాన్ని ఎమ్మెల్యే నసీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అటెండెన్స్ రిజిస్టర్, వివిధ సెక్రటరీల రిజిస్టర్ల నిర్వహణ పరిశీలించారు. ఎంత మంది సెలవుల్లో ఉన్నారు ? అనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ఒకరు పింఛన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చానని తెలపడంతో సంబంధిత సెక్రటరీని పిలిచి గ్రీవెన్స్ గురించి వివరాలు అడిగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన కచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలకు సరైన సమాధానం చెబుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరాలంటే సచివాలయం సిబ్బంది వారధిగా ఉండాలని చెప్పారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ గందరగోళంగా ఉందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన కాగిత కృష్ణ ప్రసాద్

## 48 గంటల్లో రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ

**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) నవంబర్ 06:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడన మండలం మడక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెడన శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పెడన నియోజకవర్గ;ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ? పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు.రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ధాన్యం మిల్లుకు వెళ్లిన 48 గంటల్లో




రైతుల అకౌంట్‌లో డబ్బులు జమవుతాయని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు తమ ఇష్టమైన మిల్లులకు ధాన్యం తోలుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌ల ద్వారా నాణ్యమైన ఆహారం పంపిణీ

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

నరసరావుపేటలో పేదలకు సబ్సిడీ అల్పాహారం అందించే అన్నా క్యాంటీన్ల పనితీరును మెరుగుపరచేందుకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం ఉదయం నరసరావుపేట లోని మూడు అన్నా క్యాంటీన్లకు చేరుకున్న డాక్టర్ అరవింద బాబు, అల్పాహారం నాణ్యతను పరీక్షించుకుంటూ స్వయంగా భుజించి, పరిసరాల శుభ్రతను దగ్గర నుంచి పరిశీలించారు. అక్కడి నాయకులు, ఉద్యోగస్తులతో మాట్లాడుతూ వారికి అందరికీ ప్రయోజనకరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నా క్యాంటీన్లు ప్రభుత్వ పథకంగా పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ క్యాంటీన్లలో అల్పాహారం నాణ్యత, శుభ్రత, సేవా వేగం మరింత మెరుగుపడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్లు మా ప్రభుత్వం ఆశయాల్లో భాగం అన్నారు. ప్రతి క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం, పరిసరాలు శుభ్రంగా ఉండాలి అని ఆదేశించారు. ఇది పేదలకు మాత్రమే కాకుండా,



అందరికీ ఆకర్షణీయంగా ఉండాలి అని అన్నారు. పరిశీలన సమయంలో అన్నా క్యాంటీన్ ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు, ఉద్యోగస్తులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ, వంటగది, డైనింగ్ ఏరియా శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఒక్కో క్యాంటీన్‌లో ఉద్యోగస్తులతో మాట్లాడిన డాక్టర్ అరవింద బాబు, మీ పని మా ప్రభుత్వం బాధ్యత. ప్రతి రోజు ఆహారం తాజాగా, ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. శుభ్రత మరింత పెంచండి అంటూ సూచనలు చేశారు. స్థానికులు ఈ పరిశ్రమణను స్వాగతించారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తిని, పరిశీలించడం వల్ల క్యాంటీన్ల నాణ్యత మరింత మెరుగవుతుంది అని ఒక స్థానికుడు అభిప్రాయపడ్డారు. ఈ పరిశ్రమణ ద్వారా అన్నా క్యాంటీన్ల పనితీరు మరింత దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు మరింత విశ్వాసం కలిగించే అవకాశం ఉందని నాయకులు చెప్పారు. ఎమ్మెల్యే తన బాధ్యతలను ప్రజల సంక్షేమంపై దృష్టి సారించి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నరసరావుపేట మున్సిపాలిటీలో రూ.62 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

నరసరావుపేట పట్టణ అభివృద్ధి వేగం పెరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నేతృత్వంలో రూ.62 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు గురువారం జరిగాయి. 11వ వార్డు సీబీఐటీ స్కూల్ లైన్‌లో రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్యూయల్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ పనుల్లో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( పి యు డి ఎ) గ్రాంట్ రూ.25 లక్షలు, బీపీఎస్-ఎల్ఆర్ఎస్ గ్రాంట్ రూ.30 లక్షలు వినియోగించనున్నారు. ప్రతి వీధిలోనూ నీరు నిలవకుండా, వాహనాలు సునాయాసంగా ప్రయాణించేలా చేయడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే 15వ వార్డు కొండలరావుపేటలో మున్సిపల్ జనరల్ ఫండ్‌తో రూ. 7 లక్షల వ్యయంతో నిర్మించిన 400 మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్న పనైనా ప్రజల ఇంటి ముందు వరకు చేర్చడమే నా బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ షేక్ మహమ్మద్ రఫీక్, ఉమ్మడి కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రెయిన్బో డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ సంస్థ నూతనంగా ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

నరసరావుపేటలో రెయిన్బో డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ సంస్థ గురువారం నాడు నూతనంగా ప్రారంభించబడింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ యువత చేపడుతున్న వ్యాపార ప్రయత్నాలు ప్రశంసనీయమని అయన తెలిపారు. యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం సమాజాభివృద్ధికి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమానికి కాపు యువత అధ్యక్షులు ఏలూరి ప్రసాద్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు నాగార్జున మాట్లాడుతూ : ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా, నాణ్యతతో కూడిన ఫ్లెక్స్ ప్రింటింగ్ సేవలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి

## విద్యార్థులు, యువతకు శ్రీ వైయస్ జగన్ పిలుపు !!

## ఇది సోషల్ మీడియా యుగం ఇందులో యువత చురుకుదనమే కీలకం

## ఈ యుగంను డ్రైవ్ చేసేది కూడా యువతే

యువత చేతుల్లోనే భవిష్యత్ ఉంది.వారెలా డిసైడ్ చేస్తే, ఆ గవర్నమెంట్ వస్తుంది..ఆ ప్రభుత్వం మీరు సిట్ అంటే సిట్. స్టాండ్ అంటే స్టాండ్. 'దటీజ్ ది పవర్ ఆఫ్ యంగ్‌స్టర్స్ వైయస్ జగన్ స్పష్టీకరణవైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విద్యార్థి విభాగం సమావేశం. విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ. పలు అంశాలపై దిశా నిర్దేశం. సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం కల్మషం లేని రాజకీయ వ్యవస్థ విద్యార్థి దశ నుంచే మొదలు మంచి రాజకీయాలకు విద్యార్థి దశ నుంచే బీజం విద్యార్థులంతా జనరేషన్–జీ తరంలో ఉన్నారు. భావి తరానికి మీరంతా దిక్సూచీ కాబోతున్నారు. ఒకటి, రెండు టర్మ్‌ల్లో రాజకీయాల్లోకి వచ్చేస్తారు. రాజకీయాల్లో చాలా గొప్పగా, ఆదర్శంగా ఉండాలి. ఆ నాయకుడి గురించి కాలర్ ఎగరేసుకుని చెప్పేలా ఉండాలి. మనలో ఆ క్యారెక్టర్ కనిపించాలి. అప్పుడే ఆ గౌరవం దక్కుతుంది. అలా నిలబడగలిగేది ఇప్పటి యువత మాత్రమే తేల్చి చెప్పిన శ్రీ వైయస్ జగన్ గత ప్రభుత్వంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం అనేక కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ స్కూళ్లు వాటితో ప్రైవేటు స్కూళ్లు పోటీపడేలా అభివృద్ధి ప్రపంచంతో పోటీ పడేలా కొత్త కరికులమ్ ఎడెక్స్‌తో ఒప్పందం. ఒక గొప్ప పరిణామం శ్రీ వైయస్ జగన్ వెల్లడి ఉన్నత విద్యా రంగంలోనూ అనేక సంస్కరణలు పిల్లలకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ హాస్టల్ ఖర్చుల కోసం వసతి దీవెన పథకం దాంతో జీఈఆర్‌లో గణనీయమైన ప్రగతి కూటమి ప్రభుత్వంలో మొత్తం రివర్స్ అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం గుర్తు చేసిన శ్రీ వైయస్ జగన్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దారుణం. పిల్లలకు వైద్య విద్య దూరం చేస్తున్న ప్రభుత్వం ఏటా రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే చాలు 5 ఏళ్లలో రూ.5 వేల కోట్లతో 10 కాలేజీలు పూర్తి అయినా ఖర్చుకు సిద్ధం కాని ప్రభుత్వం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ ఈనెల 12న అసెంబ్లీ నియోజకవర్గాల్లో ర్యాలీలు అన్నింటిలో విద్యార్థులు, యువత పాల్గొనాలి. ప్రతి చోటా వారి పాత్ర అత్యంత కీలకం సమావేశంలో శ్రీ వైయస్ జగన్ తాడేపల్లి రాజకీయాల్లో విద్యార్థులు, యవత తులసి మొక్కల్లా ఎదగాలని శ్రీ వైయస్ జగన్ పిలుపునిచ్చారు. ఇది సోషల్ మీడియా యుగం అన్న ఆయన, ఇందులో యువత చాలా చురుకు అని ప్రశంసించారు. ఈ యుగంలో డ్రైవ్ చేసేది కూడా యువతే అని, వారి చేతుల్లోనే భవిష్యత్ ఉందని చెప్పారు. యువత ఏం నిర్ణయిస్తే ఆ ప్రభుత్వం వస్తుందని, అది యువతకు ఉన్న బలం అని స్పష్టం చేశారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విద్యార్థి విభాగం సమావేశం జరిగింది. పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. పలు అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు.

**పార్టీ విద్యార్థి విభాగం సమావేశంలో శ్రీ వైయస్ జగన్ ఏమన్నారంటే..**

**తులసి మొక్కల్లా ఎదగాలి:**

సమాజంలో విద్యార్థులు, యువకుల ప్రాధాన్యత, రాజకీయాల్లో భవిష్యత్ గురించి ఆలోచిస్తే.. ఎవరైనా ఒక నాయకుడి గొప్పతనానికి యువత, విద్యార్థి దశ నుంచే బీజం పడుతుంది. మీరంతా జనరేషన్–జీ లో ఉన్నారు. మీరు ఒకటి, రెండు టర్మ్‌లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేస్తారు. మీరు రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి. అసలు రాజకీయాల్లో ఎలా ఉండాలంటే, ఫలానా వ్యక్తి మా నాయకుడు అని కాలర్ ఎగరేసుకుని చెప్పేలా ఉండాలి. మనలో ఆ క్యారెక్టర్ కనిపించినప్పుడే ఆ గౌరవం దక్కుతుంది. ఈరోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో అందరం చూస్తున్నాం. మీకు తెలియనిది కాదు. చాలా మంది సీనియర్ నాయకుల కన్నా కూడా మీకు యాక్టివ్. సోషల్ మీడియాలో యాక్టివిటీ మీ దగ్గరి నుంచి ప్రారంభం అవుతుంది.

**మంచి విత్తనం నాటినప్పుడే..:**

విద్యార్థులు, యువత గట్టిగా అడుగులు వేస్తే.. చివరకు దేశాల్లో ప్రభుత్వాలు కూడా మారిపోతున్నాయి. రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారడం పాత కథ అయితే, ఇప్పుడు దేశాల్లో సైతం ప్రభావం చూపుతున్నారు. బంగ్లాదేశ్ వంటి దేశాల్లో అది జరిగింది. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే.. రాజకీయ పరిస్థితి మన రాష్ట్రంలో ఏం జరుగుతోంది అనేది మనమంతా కూడా చూడాల్సి ఉంది. ఎందుకంటే రాష్ట్రం బాగుండాలని మనమంతా అనుకుంటున్నాం కాబట్టి. ఇక్కడి రాజకీయ పరిణామాలను గమనించాల్సి ఉంది. ఒక యువకుడు రేపు ఎదిగి, భావి ప్రపంచంతో పోటీ పడి, తన ఒక ఉద్యోగాన్ని అవలీలగా సంపాదించుకునే పరిస్థితి ఉందా? ఆలోచించండి. ఏదైనా రాత్రికి రాత్రి జరిగేది కాదు. ఒక నాయకుడు ఒక అడుగు వేస్తే.. అలాగే ఈరోజు వేసే విత్తనం చెట్టు కావడానికి, నాయకుడు చేసే పని విజన్ ట్రాన్స్‌లేట్ కావడానికి 10 నుంచి 15 ఏళ్లు పడుతుంది. అదే ఈరోజు సరైన విత్తనం వేయకపోతే, ఎన్నేళ్లు గడిచినా పరిస్థితి మారదు. 10, 15 ఏళ్ల తర్వాత కూడా మన బతుకులు మారవు. ఇలాగే ఉంటాం. మనం లీడర్లు కాబోతున్నప్పుడు, అలాంటి మంచి విత్తనాలు వేసే ఆలోచన మనకు ఉండాలి. అదే మన మనసులో ఉండాలి. మనం చేసే పని వల్ల భవిష్యత్ తరాలు మారాలి. మారుతాయా లేదా అని కూడా మనం ఆలోచించాలి.

**నాడు విద్యా రంగంలో సంస్కరణలు:** గత మన ప్రభుత్వ హయాంలో ఎలా ఉండేది? ఈ 18 నెలల నుంచి ఎలా ఉంది? అనేది ఒక్కసారి పోల్చి చూస్తే.. మనం యువకులం. మనం మార్చకపోతే వ్యవస్థ మారదు. మనం మార్చడానికి వేసే అడుగులు మంచి ఫలితాలు ఇస్తాయి. అందుకే విద్యార్థుల భవిష్యత్‌ను కూడా అద్భుతంగా తీర్చిదిద్దేలా విద్యా రంగంలో మనం చాలా మార్పులు చేశాం. ఆ దిశలో అడుగులు వేశాం. కేజీ నుంచి పీజీ వరకు పిల్లవాడు ఎలా నిలబడగలుగుతాడు? పోటీని ఎలా ఎదుర్కోగలుగుతాడు? అనేది తొలిసారి మన పార్టీ వైయస్సార్‌సీపీ మాత్రమే. నిజానికి విద్యార్థులకు ఓటుహక్కు ఉండదు కాబట్టి, ఏ పార్టీ కూడా వారి గురించి ఆలోచించదు. కానీ, వారి గురించి ఆలోచించిన వారు రాజకీయ నాయకుడు కాదు. ఒక నేతగా మారుతాడు. ఇది నిజం గత మన ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ స్కూళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా వాటిని అభివృద్ధి చేశాం. ఇంకా చెప్పాలంటే ప్రైవేటు స్కూళు ప్రభుత్వ స్కూళ్లతో పోటీ పడేలా మార్చాం. తొలిసారిగా గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియమ్ తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ పీరియడ్, ఆ తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ మొదలుపెట్టాం. ప్రతి పిల్లవాడికి ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇచ్చాం. 8వ తరగతి పిల్లాడికి ట్యాబ్‌లు ఇచ్చాం. ఇంకా ఐబీ సిలబస్ కూడా తీసుకొచ్చాం. మన పిల్లలకు దాన్ని ప్రభుత్వ స్కూళ్లలో పరిచయం చేశాం. జెనీవా నుంచి టీమ్ వచ్చి ఇక్కడ పని చేయడం మొదలుపెట్టారు. అది ఇప్పటికీ అమలులో ఉంటే, 2024–25 విద్యా సంవత్సరంలో ఫస్ట్ క్లాస్‌లో మొదలై, 2025%--%26లో సెకండ్ క్లాస్.. అలా 2035 నాటికి మన పిల్లలు టెన్త్ క్లాస్‌ను ఐబీలో రాసే విధంగా వారు వచ్చి పని చేయడం మొదలు పెట్టారు.

**మన పిల్లలు ప్రపంచంతో పోటీ పడేలా..:** ఆ స్థాయిలో పిల్లలకు మనం విద్యను అందించగలిగితే, మన పిల్లలు ప్రపంచంతోనే పోటీ పడగలుగుతారు. అలా పోటీ పడేలా చదువులు సాగుతున్నాయా? అనేది ముఖ్యం. ఆ దిశలోనే చిత్తశుద్ధితో పని చేశాం. విద్యా రంగంల సమూల మార్పులకు నాడు–నేడుతో శ్రీకారం చుట్టాం. అమ్మ ఒడితో పిల్లలను బడికి పంపేలా ప్రోత్సహించాం. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం గోరుముద్ద మొదలు అనేక మార్పులు. అలా ఉన్నత విద్యా రంగంలోనూ మార్పులు చేశాం. జాబ్ ఓరియెంటెడ్ కరికులమ్ తీసుకొచ్చాం. మన చదువుల్లో లేనిది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉంది అన్నది ఎస్సెస్‌మెంట్ చేశాం. ఆ దిశలోనే మార్పు చేస్తూ.. ఎడెక్స్‌ను తీసుకొచ్చాం. అలా ఒక సంస్థను ఇక్కడికి తీసుకొచ్చాం. వారి కోర్సులు, వారి డిగ్రీలు తీసుకొచ్చాం. ఆ మేరకు వాటిని మన కరికులమ్‌లో చేర్చాం. ఆన్‌లైన్‌లో వారిని పార్ట్ చేశాం. డిగ్రీ కోర్సుల్లో నాణ్యత పెంచాం. తొలిసారి డిగ్రీలో అప్రెంటిస్ విధానం తీసుకొచ్చాం. అలా కరికులమ్‌లో చాలా మార్పు చేశాం. ఎడెక్స్ వారే డిగ్రీ కూడా ఇచ్చే విధంగా చేశాం.

**గణనీయంతా 'నాక్' రిజిస్ట్రేషన్:**

ఆ రెండింటికీ రూ.16,800 కోట్లు కాలేజీల్లో క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ఇంప్రూవ్ చేస్తూ, వాటికి 'నాక్' (నేషనల్ ఎస్సెస్‌మెంట్ అండ్ ఎక్రెడిటేషన్ కౌన్సిల్) రిజిస్ట్రేషన్ చేయించాం. అందుకే 2019 నాటికి కేవలం 257 కాలేజీలకు నాక్ రిజిస్ట్రేషన్ ఉంటే, 2024 ఫిబ్రవరి నాటికి వాటి సంఖ్య 437. ఇంకా పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులు ఇబ్బంది పడొద్దు. వారు పిల్లల చదువుల కోసం అప్పులపాలు కావొద్దు అని చాలా చేశాం. ఆ దిశలోనే గతంలో లేనిది, తొలిసారి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం విద్యాదీవెన తీసుకొచ్చాం. ఆ పథకం కింద రూ.12,609 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి త్రైమాసికం అయిపోగానే, దానికి సంబంధించిన ఫీజులు పిల్లల తల్లుల ఖాతాల్లో వేశాం. ఇంకా వసతి దీవెన కింద హాస్టల్ ఖర్చు కింద ఇచ్చాం. డిగ్రీ పిల్లలకు ఏటా రూ.20 వేలు, రెండు విడతల్లో ఇచ్చే వాళ్లం. వసతి దీవెన కింద మొత్తం రూ.4275 కోట్లు ఇచ్చాం. అలా ఉన్నత విద్యా రంగంలో ఒక్క విద్యాదీవెన, వసతి దీవెన కింద ఏకంగా రూ.16,800 కోట్లు ఖర్చు చేశాం. అది వైయస్సార్‌సీపీ ప్రభుత్వ ఘనత. దీని వల్ల పేద విద్యార్థులు చదువు మానేసే పరిస్థితి రాలేదు.

**నేడు అంతా తిరోగమనం:** కానీ, ఈరోజు ఏం జరుగుతోంది. గత 18 నెలలుగా అంతా తిరోగమనం. నాడు%--%నేడు లేదు. ఇంగ్లిష్ మీడియమ్ లేదు. టోఫెల్ క్లాస్‌లు లేవు. ట్యాబ్‌లు ఆపేశారు. గోరుముద్ద కింద కూడా నాసిరకం ఆహారం పెడుతున్నారు. ఇంక ఉన్నత విద్యా రంగం చూస్తే, పిల్లలు బాగా చదువుకోవద్దన్న కుట్ర కనిపిస్తోంది. ఈ ఏడాది సెప్టెంబరు వరకు ఏడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్. గత ఏడాది జనవరి నుంచి మార్చి వరకు సంబంధించిన పీజు రీయింబర్స్‌మెంట్ ఏప్రిల్‌లో ఇవ్వాల్సి ఉంటే, దాన్ని చంద్రబాబు ఎన్నికల సంఘానికి లేఖ రాసి ఆపించాడు. దాంతో అక్కడి నుంచి బ్రేక్ పడింది. అలా ఇప్పటికి ఏడు త్రైమాసికాలు. డిసెంబరుతో మరో త్రైమాసికం జోడవుతుంది. ఒక్కో త్రైమాసికానికి రూ.650 కోట్ల నుంచి రూ.700 కోట్లు. అలా ఏకంగా దాదాపు రూ.4900 కోట్లు పెండింగ్‌లో ఉంటే, ఇచ్చింది కేవలం రూ.700 కోట్లు మాత్రమే. అంటే రూ.4200 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఈ డిసెంబరు వస్తే మరో రూ.700 కోట్లు ఇవ్వాల్సి వస్తుంది. వసతి దీవెన కింద డిగ్రీ పిల్లాడికి ఏటా రూ.20 వేలు. రెండు విడతల్లో ఇచ్చాం. ఈ పథకం కోసం ఏటా రూ.1100 కోట్లు ఇవ్వాలి. కానీ రెండేళ్ల నుంచి పథకాన్ని ఎగ్గొట్టడంతో రెండేళ్లలో రూ.2,200 కోట్లు పెండింగ్. అంటూ రెండింటికి కలిపి దాదాపు రూ.6,400 కోట్లు బకాయి పడ్డారు. దీంతో పిల్లలు చదువు మానేస్తున్నారు.



**జీఈఆర్ కూడా డౌన్:** ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలకు తోడుగా వైయస్సార్‌సీపీ నాయకత్వం తీసుకోకపోతే, పిల్లలు చదువులు మానేస్తారు. ఇక్కడ ఒక చిన్న ఉదాహరణ. మీ అందరికీ తెలుసు. జీఈఆర్ (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో)

అంటే ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యలో ఎందరు చేరుతున్నారని చూస్తే.. మన ప్రభుత్వం రాక ముందు 2018–19లో జీఈఆర్ 27.86 శాతం ఉంటే, మన ప్రభుత్వం వచ్చాక 2023–24 నాటికి జీఈఆర్ 37 శాతానికి పెరిగింది. అది ఇప్పుడు మళ్లీ రివర్స్ అయింది. చదువులు ఇంత దారుణమైన పరిస్థితిలో ఉన్నాయి. మరోవైపు ఉద్యోగాలు, పిల్లల భవిష్యత్ చూస్తే ఆందోళనకరం.

**వైయస్సార్‌సీపీ ప్రభుత్వం. ఉద్యోగాలు ఘనం:** మన ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రభుత్వ రంగంలోనే దాదాపు 6.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రభుత్వ రంగంలో శాశ్వత ఉద్యోగాలు 2,13,662 ఇచ్చాం. గ్రామ వార్డు సచివాలయాల్లో మనకు చాలా మంది కనిపిస్తారు. వాటిలో దాదాపు 1.26 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. ఇంకా ఆర్టీసీ నుంచి 52 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశాం. ఆస్పత్రుల్లో జీరో వెకెన్సీ పాలసీ తీసుకొచ్చాం. ఆస్పత్రుల్లో స్పెషలిస్టుల కొరత లేకుండా చేశాం. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో 61 శాతం వైద్య నిపుణుల కొరత ఉంటే, అది మన దగ్గర కేవలం 4 శాతం మాత్రమే. విద్యా రంగంలో 10,300 పోస్టులు భర్తీ చేశాం. అంటే టీచర్ పోస్టులు ఇచ్చాం. డీఎస్సీ సమస్యలన్నీ పరిష్కరించి, ఉద్యోగాలు ఇచ్చాం. ఇవి కాకుండా 2.66 లక్షల మంది వాలంటీర్లు. ఆప్కాస్‌లో మరో లక్ష మంది. 18 వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్‌లో. ఇంకా రేషన్ సరుకులు డోర్ డెలివరీ చేసిన ఎండీయూ వాహనాల్లో 20 వేల ఉద్యోగాలు. అలా ప్రభుత్వ రంగంలోనే దాదాపు 6.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. ఎంఎస్ఎంఈలు 4.78 లక్షల యూనిట్లు గ్రౌండ్ చేయడం ద్వారా దాదాపు 33 లక్షల ఉద్యోగాల కల్పన. మన హయాంలో వాటికి క్రమం తప్పకుండా రాయితీలు ఇచ్చాం. వాటిని నిలబెట్టాం. వాస్తవానికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఎంఎస్ఎంఈలది కీలక పాత్ర. వాటిలో పెట్టుబడి తక్కువ. ఉద్యోగాలు ఎక్కువ. మరోవైపు పెద్ద పెద్ద కంపెనీల్లో పెట్టుబడి ఎక్కువ. ఉద్యోగాలు తక్కువ. ఇంకా లార్జ్ అండ్ మెగా రంగంలో మరో లక్ష ఉద్యోగాల కల్పన. అన్నీ కలిపితే.. 40,13,552 ఉద్యోగాలు కల్పించాం. ఇది మనం చెప్పే లెక్కలు కాదు. సామాజిక సర్వేలో చూపిన వివరాలు.

**స్వయం ఉపాధికి ప్రోత్సాహం:** నిజంగా మెరుగైన ఉద్యోగాలు సెల్ఫ్ ఎంప్లాయిడ్ సెక్షన్‌లో వస్తాయి. అది ఒక విప్లవం. ఆ దిశలో ఆసరా, సున్నా వడ్డీకే రుణాలు, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం అమలు చేశాం. అక్కచెల్లెమ్మలు కాళ్ల మీద నిలబడేలా పలు కంపెనీలు ఐటీసీ, పీ అండ్ జీ, రిలయెన్స్, అమూల్ వంటి సంస్థలతో టైఅప్ చేశాం. చేయూత ద్వారా దాదాపు 26 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు, ఆసరా, సున్నా వడ్డీ ద్వారా దాదాపు కోటి మందికి మేలు జరిగింది. నేతన్న నేస్తం, వాహనమిత్ర, తోడు, చేదోడు ద్వారా లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.

**వ్యవసాయం దండగ కాదు. పండగ:**

**పోర్టులు. ఎయిర్‌పోర్టులు:**

రాష్ట్రంలో దాదాపు 62 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే వ్యవసాయం దండగ కాదు. పండగ అని చేసి చూపాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు చేయి పట్టుకుని నడిపాం. రైతులకు ఏ ఆపద వచ్చినా, వెంటనే ఆదుకున్నాం.

ఇంకా 4 పోర్టుల నిర్మాణం చేపట్టాం. అంతకు ముందు కేవలం 6 పోర్టులు మాత్రమే ఉంటే, మన హయాంలో 5 ఏళ్లలో మరో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. వాటిలో మూడు ప్రభుత్వ రంగంలోనివే. అవి మూలపేట, రామయ్యపట్నం, మచిలీపట్నం పోర్టులు. వాటి పనులు చాలా వేగంగా జరిగాయి. సగానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఒక్క కాకినాడ పోర్టులో మాత్రం ప్రైవేటు రంగంలో అభివృద్ధి జరుగుతోంది. ఇంకా 10 షిప్పింగ్ హార్బర్లు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల పనులు చురుగ్గా కొనసాగాయి.

**నాడే అదానీ డేటా సెంటర్:** మన హయాంలోనే అదానీ డేటా సెంటర్ ప్రాసెస్ జరిగింది. సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్ ఏర్పాటు ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది. అవన్నీ మనం చేశాం కాబట్టే, ఇప్పుడు డేటా సెంటర్. అసలు డేటా రావాలంటే కేబుల్ కావాలి కదా? . భోగాపురం ఎయిర్‌పోర్టుకు భూసేకణ చేసి, వేగంగా అన్ని అనుమతులు పొంది, పనులు కూడా చేశాం. అందు కోసం దాదాపు రూ.900 కోట్లు ఖర్చు చేశాం. అవన్నీ మనం చేశాం కాబట్టి, పురోగతి కనిపిస్తోంది. అలా మంచి విత్తనాలు నాటాం.

**చంద్రబాబు దారుణం మెడికల్ కాలేజీల ప్రైవేటైజేషన్:** ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న చెడు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ. 1923 నుంచి 2019 వరకు మన రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని మెడికల్ కాలేజీలు కేవలం 12 మాత్రమే. వాటిలో ఒక్కటి కూడా చంద్రబాబు కట్టలేదు. అదే మన ప్రభుత్వ హయాంలో, ఏకంగా 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. ఏడు కాలేజీలు పూర్తి చేశాం.

ఒక మెడికల్ కాలేజీ వల్ల స్థానికంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి టీచింగ్ ఆస్పత్రి మాదిరిగా పని చేస్తుంది. ఆ స్థాయిలో వైద్య సేవలందుతాయి. పేదలకు ఉచితంగా వైద్యం అందుబాటులోకి వస్తుంది. ఎప్పుడైతే అవన్నీ అందుబాటులోకి వస్తే, ప్రైవేటు ఆస్పత్రుల దోపిడి ఆగిపోతుంది. ఇంకా ఆ 17 మెడికల్ కాలేజీలతో 2550 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. వాటిలో సగం సీట్లు ఫ్రీగా పిల్లలకు దక్కుతాయి. మిగిలిన సీట్లు కూడా ప్రైవేటు మెడికల్ కాలేజీల కంటే తక్కువ ఫీజుతో వస్తాయి. మనం చేపట్టిన మెడికల్ కాలేజీల్లో మన హయాంలోనే 7 కాలేజీలు పూర్తయ్యాయి. 5 కాలేజీల్లో 3 బ్యాచ్‌లు వచ్చాయి. పాడేరు మెడికల్ కాలేజీలో గత ఏడాది క్లాస్‌లు ప్రారంభమయ్యాయి. గత ఏడాది పులివెందుల మెడికల్ కాలేజీకి 50 సీట్లు ఇస్తామంటే వద్దని చంద్రబాబు లేఖ రాశారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం రూ.3000 కోట్లు ఖర్చు చేశాం. మిగిలిన 10 కాలేజీలకు మరో రూ.5 వేల కోట్లు కావాలి. 5 ఏళ్లలో ఖర్చు చేస్తే చాలు. అంటే ఏటా రూ.1000 కోట్లు మాత్రమే. అది కూడా ఖర్చు చేయకుండా, ఏకంగా వాటిని అమ్మేస్తున్నాడు. రాష్ట్ర బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్లు. మెడికల్ కాలేజీలకు కావాల్సింది ఏటా కేవలం రూ.1000 కోట్లు. అవి కూడా ఖర్చు పెట్టకుండా, ఆ కాలేజీలు అమ్మేస్తూ స్కామ్‌లు చేస్తున్నాడు.

**ఇది మీ యుగం. మీదే డ్రైవ్:** దీన్ని ప్రశ్నించేది యువతనే. దీనిపై రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ. మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు పార్టీ కార్యాచరణ చేపట్టింది. పార్టీ పరంగా అన్ని కమిటీల నిర్మాణం జరుగుతోంది. గ్రామస్థాయిలో కూడా కమిటీల ఏర్పాటు అవుతున్నాయి. గ్రామస్థాయిలో కూడా విద్యార్థి, యువజన అనుబంధ విభాగం కూడా రావాలి. చైతన్యం అక్కణ్నుంచే మొదలు కావాలి. ఇది సోషల్ మీడియా యుగం. ఈ యుగంలో డ్రైవ్ చేసేది మీరు. మీ చేతుల్లో భవిష్యత్ ఉంది. మీరు ఎలా డిసైడ్ చేస్తే, ఆ గవర్నమెంట్ వస్తుంది. ఆ ప్రభుత్వం మీరు సిట్ అంటే సిట్. స్టాండ్ అంటే స్టాండ్. దటీజ్ ది పవర్ ఆఫ్ యంగ్‌స్టర్స్. కచ్చితంగా దీన్ని గుర్తు పెట్టుకోవాలి.

**అన్నింటా మీ ఇన్‌వాల్వ్‌మెంట్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమంలా సాగుతోంది. మరోవైపు పార్టీపరంగా అన్ని అనుబంధ విభాగాల ఏర్పాటు చురుగ్గా సాగుతోంది. మీరు అన్నింటిలో ఇన్‌వాల్వ్ కావాలి. ప్రతి చోటా మీ పాత్ర చాలా కీలకం. మీరు అందరినీ కలుపుకుని నడవాలి. ఈనెల 12న నియోజకవర్గాల్లో ర్యాలీలు. కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలి. మీరంతా చురుగ్గా పాల్గొనాలి. ఆ కార్యక్రమం సీఎం చంద్రబాబుకు షాక్ కొట్టాలి. మెడికల్ కాలేజీలపై నిర్ణయాన్ని మార్చుకునేలా చేయాలి. ఇంకా డిసెంబరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళన. అప్పటి వరకు చంద్రబాబుకు తగిన టైమ్ కూడా ఇచ్చినట్లు ఉంటుందని, ఆ అంశం మీద కూడా గేర్ మార్చి చంద్రబాబు మెడలు వంచే కార్యక్రమం చేద్దామని శ్రీ వైయస్ జగన్ పిలుపునిచ్చారు. వైయస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ పానుగంటి చైతన్య, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎ.రవిచంద్ర, తోట రాంజీ, శ్రీవాత్సవ, చెవిరెడ్డి హర్షిత్, ప్రణయ్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ ఓబుల్‌రెడ్డి, నీలి ఆనంద్, నరేందర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తమ సమస్యలను పరిష్కరించాలి



**పెన్ పవర్ కారంపూడి నవంబర్ 6**

ఆటో ఫైనాన్స్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఎంప్లాయిస్ ఆటో ఫైనాన్స్ వ్యాపారస్తులు గురువారం శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్మానించారు. ప్రస్తుతం వ్యాపారుల పరిస్థితి సక్రమంగా లేదని ఫైనాన్స్ తీసుకొని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సమస్యలను పరిగణలోనికి తీసుకొని పరిష్కరించాలని సిఐ శ్రీనివాసరావును కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో ఎంప్లాయిస్ ఫైనాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాసరావు, గనిది శివ నాగేశ్వరరావు, సూర్య కోటేశ్వరరావు, ముచ్చర్ల రామ కోటేశ్వరావు, పయ్యావుల శ్రీనివాసరావు, బండారు వీరేశ్వరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పని

### గంట శ్రీనివాసరెడ్డి



**పెన్ పవర్ కారంపూడి నవంబర్ 6**

జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు గురువారం ఉపాధి హామీ గ్రామ సభలు కారంపూడి వ్యాప్ కంపెల్లి గ్రామంలో జరిగాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026:27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి కావాల్సిన పనులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు పనికి తగిన వేతనం కూడా లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణావత్ సరస్వతి బాయ్ ఏపీవో కట్ట నాగేశ్వరరావు కార్యదర్శి కసిన్యా నాయక్ రవీంద్ర , కూటమినేతలు, ఉపాధి సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నరసరావుపేట పట్టణంలో వ్యభిచార స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలని సూచనలతో, గురువారం మధ్యాహ్నం సమయంలో నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిపాడు రోడ్డులో ఉన్న ఏ9 బ్యూటీస్ స్పా సెంటర్ పక్కన గల గృహంలో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. నరసరావుపేట వన్‌టౌన్ సీఐ షేక్ ఫిరోజ్ నేతృత్వంలో జరిగిన ఈ రైడ్‌లో వ్యభిచార కార్యకలాపాలలో పాల్గొంటున్న ఐదుగురిని (ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు) అదుపులోకి తీసుకుని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ విభాగం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోంది. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మంది రోగులకు వైద్య పరీక్షలు

**కొమరోలు పెన్ పవర్ నవంబరు 6**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించామని కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య శిబిరం ఇంచార్జ్ సంజయ్ తెలిపారు. కడపలోని పుష్పగిరి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు .వైద్య శిబిరానికి కొమరోలు తోపాటు పరిసర గ్రామాల నుంచి వంద మంది రోగులు హాజరు కాగా, వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు .వారిలో 40 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లుగా గుర్తించి వారికి ఆపరేషన్ చేయించుకోవలసిన ఆవశ్యకతను వివరించామని సంజయ్ తెలిపారు. ఆపరేషన్లు చేయించుకొనుటకు ఉత్సాహం చూపించిన రోగులను తమ వాహనంలో కడపలోని తమ పుష్పగిరి ఆసుపత్రి తరలించి, అక్కడ ఉచితంగా ఆపరేషన్లు చేయించి తిరిగి వారిని సురక్షితంగా ఇండ్లకు చేరవేస్తామని సంజయ్ వివరించారు. ఆ కార్యక్రమంలో కడప పుష్పగిరి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మెరుగైన విద్య వ్యవస్థను నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం కృషి

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ -రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు యూనిఫార్మ్

### మెరుగైన విద్య వ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ కృషి -మరో 450 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేత

### 4.75 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన -90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పెన్ పవర్, నవంబర్ 6, అద్దంకి:**

రాష్ట్ర చరిత్రలో రాజకీయ రంగులతో సంబంధం లేకుండా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్మ్, బెల్ట్, బ్యాగ్ అందించామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన విద్య వ్యవస్థను నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 430 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాటు నెడ్ క్యాప్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించామని అన్నారు. వీటితో పాటు మరో 9 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,300 కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలను అందజేశారు.

**4.75 కోట్లతో బీటీ రోడ్డు..:** బల్లికురవ మండలం కొత్తూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ. 4.75 కోట్ల వ్యయంతో కొప్పెరపాడు - జమ్మలమడక గ్రామాల మధ్య నిర్మించనున్న ఈ బీటీ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కోరిన వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. అనంతరం కొత్తూరులో వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్‌లో ఎరువుల నిల్వలను మంత్రి గొట్టిపాటి స్వయంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారికి అవసరమైన ఎరువులు సమయానికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమయానికి ఎరువులు, విత్తనాలు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన రాజుపాలెం హై స్కూల్ విద్యార్థిని టి రేణుక

### అండర్ 14 షాట్ పుట్ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, డిస్కస్ త్రో పోటీలలో తృతీయ స్థానం పొందిన రేణుక

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 6**

ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్ లో గురువారం నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో కొమరోలు మండలం రాజుపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని టి రేణుక విజయ పరంపరలు సాధించింది. ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న పోటీలలో భాగంగా ఈనెల 5వ తేదీన మార్కాపురంలో నిర్వహించిన డివిజన్ స్థాయి పోటీలలో తన సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు రేణుక ఎంపిక అయింది. ఈనెల ఆరవ తేదీ గురువారం ఒంగోలులోని పివిఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో భాగంగా అండర్ 14 విభాగంలో షాట్ పుట్ పోటీలలో పాల్గొన్న రేణుక ప్రథమ విజేతగా నిలిచింది .డిస్కస్ త్రో పోటీలలో తృతీయ స్థానం సాధించింది .దీనితో ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులు రేణుకను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 8 ,9 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి అత్యధిక పోటీలలో రేణుక పాల్గొననున్నది. గ్రామీణ ప్రాంతానికి చెందిన రేణుక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళతోపాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రేణుక అభినందించారు. అథ్లెటిక్ పోటీలలో మెలుకువలు నేర్పి రేణుకకు మంచి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళను ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లారపు శ్రీనివాసులు, గ్రామ పెద్దలు అభినందించారు. రేణుక రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరచి విజేతగా తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.



## ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను త్వరతగతిన పూర్తి చేయండి

### కొమరోలు గ్రామ సచివాలయాల సిబ్బందికి ఎంపీడీవో సత్యం ఆదేశాలు

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 6**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం కొమరోలు లోని మూడు గ్రామ సచివాలయాల సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ ఆదేశించారు. గురువారం కొమరోలు గ్రామ సచివాలయం1లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కేవైసీ ,ఎంబీయూ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలు, తోపాటు వివిధ రకాల సర్వేలపై సమీక్ష నిర్వహించారు .ఆ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ సచివాలయాల సిబ్బంది సమయ పాలన పాటిస్తూ సచివాలయాలకు హాజరుకావాలని, సచివాలయాల విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను పూర్తి చేయాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు ,కొమరోలు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య, కొమరోలు రెండు ,మూడు గ్రామ సచివాలయాల కార్యదర్శి ఓ ఆర్ జనార్దన్ రెడ్డితో పాటు మూడు గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి




**పొదిలి , పెన్ పవర్, నవంబర్ 6**

రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా లైవ్ లీ హుడ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దానం చెప్పారు. గురువారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘం అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దానం మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు చెందిన మహిళలు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని కోరారు. స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పథకాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అందులో భాగంగా మహిళా గ్రూపులకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. శ్రీనిధి పట్ల మహిళలకు అవగాహన కలిగించేందుకు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు ప్రదర్శించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొదిలి వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహ రున్నిసా బేగం, కార్యదర్శి అరుణ, కోశాధికారి సులోచన, వెలుగు రాజయ్య, వెంకటరెడ్డి, దాసు, అకౌంటెంట్ శ్రీదేవి తోపాటు గ్రామ సంఘం అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## లోప రహిత ఓటర్ల జాబితా లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 06**

లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఈఆర్వోలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఆర్వో బి.చిన ఓబులేసు, ఈఆర్వోలు, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను సీఈవో వివేక్ యాదవ్ ఈ సందర్భంగా వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతిరోజు రెండు నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో చర్చించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, లోప రహితంగా సాగేలా చూడాలని డిఆర్వో ను కలెక్టర్ ఆదేశించారు. ఏఈఆర్ఓ లు కూడా బిఎల్వోలు, సూపరింటెండెంట్లతో ఇదే మాదిరిగా సమావేశాన్ని నిర్వహించి ఈ ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ మొత్తం ప్రక్రియకు ఒక ప్రణాళికను రూపొందించాలని డిఆర్ఓ కు చెప్పారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాలకు ఈఆర్వోలుగా ఉన్న ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, కుమార్, జాన్సన్, సత్యనారాయణ, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

## అరివేముల 11 కె.వి. ఫీడర్ నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

### విద్యుత్ శాఖ అధికారి రమేష్ వెల్లడి

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 6**

మండలంలోని అరివేముల 11 కె.వి. ఫీడర్ కు సంబంధించిన మరమ్మతు పనుల నిమిత్తం నేడు (గురువారం) ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీడర్ లైన్లపై అవసరమైన సాంకేతిక పనులు, పరికరాల తనిఖీలు, మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. వినియోగదారులు తాత్కాలికంగా ఏర్పడే అసౌకర్యాన్ని గమనించి శాఖకు సహకరించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

## అమరావతి చుట్టూఓఆర్ఆర్



**రాజమండ్రి, నవంబర్ 6, పెన్ పవర్:** అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

## రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై



**రాజమండ్రి, నవంబర్ 6, ( పెన్ పవర్:**రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

## పితానికి మంత్రి యోగం..

**ఏలూరు, నవంబర్ 6, పెన్ పవర్:** మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన కంటూ ఒక రోజు వస్తుందని బలంగా నమ్ముతున్నారు. తన ప్రధాన అనుచరులకు కూడా ఇదే చెబుతున్నారట. పితాని సత్యనారాయణ సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపుతడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు ఈసారి మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఎప్పుడూ జరుగుతుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు పితాని సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయినా పార్టీలో ఉండి తిరిగి గెలుపొందారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి దక్కింది. వాసంశెట్టి సుభాష్ కూడా శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన వారే. దీంతో పితాని సత్యనారాయణకు మంత్రి పదవి దక్కకుండా పోయింది. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తొలిసారి గెలిచిన వాసంశెట్టి సుభాష్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, తమ నేత పితాని సత్యనారాయణకు ఖచ్చితంగా విస్తరణలో కేబినెట్ లో చోటు దక్కుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టున్న నేత పితానికి మంత్రి పదవి ఇస్తారా? వాసంశెట్టిని కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# జనసేన ఎమ్మెల్యే పై కుట్ర జరుగుతుందా?

**విజయనగరం, నవంబర్ 6, పెన్ పవర్:**
జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూటమి పార్టీలోని నేతలకు అస్సలు పడటం లేదు. గత ఎన్నికల్లో అనూహ్యంగా విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి లోకం నాగ మాధవి జనసేన టిక్కెట్ తెచ్చుకున్నారు. కూటమి పార్టీల ఐక్యతతో మాధవి నెలిమర్ల నుంచి గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి లోకం మాధవికి, నియోజకవర్గంలోని టీడీపీ నేతలకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. టీడీపీ నేతలను కేర్ చేయకపోవడంతో పాటు తనకు కావాల్సిన వారికే పనులు కట్టబెట్టడం వంటివి మాధవిపై టీడీపీ నేతలకు ఆగ్రహం కలిగించాయి. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో లోకం మాధవికి వ్యతిరేకంగా కూటమిలోని మిత్రులే పోస్టులు పెడుతున్నారు.అధికారులకు కూడా ఎమ్మెల్యే మాధవి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. తాను తప్ప ఎవరేం చెప్పినా పనులు చేయవద్దంటూ అందరి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఎవరి సిఫార్సు లేఖలను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా హుకుం జారీ చేశారు. దీంతో ఈ విషయాన్ని టీడీపీకి చెందిన నాయకులు తమ పార్టీ నాయకత్వానికి, జిల్లా మంత్రికి కూడా తెలియజేసినా లోకం మాధవి డోన్ట్ కేర్ అంటుండటంతో ఏమీ చేయలేక నిస్సహాయతతో ఉండిపోయారంటున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల నాటికి లోకం మాధవిని పూర్తిగా సైడ్ చేసే పనిలోనే కూటమి పార్టీలోని నేతలు ఉన్నారన్నది మాధవి అనుచరులు చెబుతున్నారు. కానీ మాధవి మాత్రం తగ్గేదేలేదంటూ తన పని తాను చేసుకు వెళుతున్నారు. తాజాగా జరిగిన ఘటన వెనక కూడా కూటమి నేతల ప్రమేయం ఉందని మాధవి అనుమానిస్తున్నారు. లోకం మాధవిపై మత్స్యకారులు తిరగబడ్డారు. తుపాను సమయంలో తమకు రేషన్ అందలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రేషన్ పంపిణీ చేయడానికి వెళ్లిన లోకం మాధవిని అడ్డుకున్నారు. పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అందరికీ ఓకేలా పరిహారం, రేషన్ అందించాలని, వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కూటమి నేతల మధ్య కీచులాటలు ఎక్కడకు దారితీస్తాయన్నది క్యాడర్ లో ఆందోళన కలిగిస్తుంది.

# కావలిలో రెండు గ్రూపులు

**నెల్లూరు నవంబర్ 6, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం మారలేదు. పార్టీ నేతలు కట్టుతప్పుతున్నా సరైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ ప్రభావం రాష్ట్రమంతటా కనపడుతుంది. కావలిలోనూ అక్కడి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ నేతలు ఏకమయ్యారు. కావలిలో టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి చెందడంతో ఈ వైషమ్యాలు ఎక్కువయ్యాయి. మాలేపాటి సుబ్బనాయుడు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా. అయితే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి, మాలేపాటి సుబ్బనాయుడుకు మధ్య పడటం లేదు. రెండు గ్రూపులున్నాయి. ఈ నేపథ్యంలో నాయుడు మరణంతో ఆయన వర్గీయులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సభలను ఏర్పాటు చేసి నేరుగా ఆయనపై విమర్శలు చేశారు. మాలేపాటి సుబ్బనాయుడు అంత్యక్రియలకు కూడా కావ్య కృష్ణారెడ్డి హాజరు కాలేదు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే గ్రూపు తగాదాలు ఎక్కువయ్యాయి. మంత్రి నారాయణ కూడా రెండు వర్గాలకు సర్దిచెప్పలేకపోతున్నారు. ఎవరినీ వెనకేసుకు రాకుండా ఎవరివైపు నిలబడకుండా నారాయణ నియోజజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కావలిలో రెండు గ్రూపులకు చెక్ పెట్టాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వివాదానికి చెక్ పెట్టాలంటే స్వయంగా చంద్రబాబు కానీ, లోకేశ్ కాని రంగంలోకి దిగాల్సి ఉంటుంది. కానీ ఇద్దరికీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించే తీరిక లేదు. ఈ నెలలో విశాఖలో జరగనున్న పార్ట్ నర్ షిప్ సమ్మిట్ పైనే ఇద్దరూ ప్రధానంగా దృష్టిపెట్టారు. ఇటీవల నెల్లూరు అర్బన్ డెవెలెప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా మాఫియా డాన్ అంటూ జిల్లా నేతపై చేసిన ఆరోపణలను సీరియస్ గా తీసుకున్న అధినాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి అప్పగించింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గొట్టిపాటి ప్రసాద్, ప్రభాకర్ చౌదరి మధ్య కూడా ఇంకా ఉప్పు, నిప్పులానే ఉంది. ఇక తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ల మధ్య రగడ కూడా చంద్రబాబు పట్టించుకోలేదు. తాను విదేశాల నుంచి వచ్చి ఇద్దరితో మాట్లాడతానని చెప్పిన చంద్రబాబు ఆ పంచాయతీని క్రమశిక్షణ సంఘానికి అప్పగించి వెళ్లారు. రేపు ఇరువురు నేతలు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరవుతారు. అయితే గతంలోనూ కొలికపూడి శ్రీనివాసరావు అనేక సార్లు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరయ్యారని, ఏం జరిగిందని టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు పార్టీ నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టకపోవడంతో అది అన్ని నియోజకవర్గాలకు అంటుకునేలా ఉందన్న ఆందోళన తెలుగు తమ్ముళ్లలో కనిపిస్తుంది.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...



**విజయవాడ, నవంబర్ 6, పెన్ పవర్:**
ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొదించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి%-% తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్సైట్ (%ఎతీఝ.ఖజూ.గ్రశీజ.ఱఅ%)లోకి వెళ్లి లింక్పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

**2028 నాటికి చట్టబద్ధత**

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డీఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సుందర్, అక్షర్ స్పిన్ మ్యాజిక్.. నాలుగో టీ20లో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా సూపర్ విక్టరీ కొట్టింది. ప్రత్యర్థి ముందు భారీ స్కోర్ ఉంచకపోయినా బౌలింగ్ లో అదరగొట్టి కంగారులను చిత్తు చేసింది. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై 48 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లారు. మొదట బ్యాటింగ్ లో పర్వాలేదనిపించిన టీమిండియా.. ఆ తర్వాత బౌలింగ్ లో అత్యద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఒక మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచెల్ మార్ష్, షార్ట్ సూపర్ స్టార్ట్ ఇచ్చారు. తొలి వికెట్ కు 37 పరుగులు జోడించి పర్వాలేదనిపించారు. షార్ట్ మెరుపులతో ఆస్ట్రేలియా పవర్ ప్లే లో 48 పరుగులు చేసింది. ఉన్నంత సేపు మెరుపులు మెరిపించి షార్ట్ 25 పరుగులు చేసి ఔటయ్యాడు. పవర్ ప్లే తర్వాత ఆస్ట్రేలియా క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోతూ వస్తుంది. మార్ష్ (30), ఇంగ్లిష్ (12) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. ఆదుకుంటాడనుకున్న టిమ్ డేవిడ్ 14 పరుగులే చేసి ఔటవ్వడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. మార్కస్ స్టోయినిస్ ను సుందర్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేయడం.. గ్లెన్ మ్యాక్స్ వెల్ ను వరుణ్ చక్రవర్తి బౌల్డ్ చేయడంతో మ్యాచ్ ఇండియా వైపు మళ్లింది. 103 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆసీస్ ఛేజింగ్ లో ముందుకు సాగలేకపోయింది. టైలాండర్స్ జేవియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షుయిస్, ఆడమ్ జంపా సింగిల్ డిజిట్ కే పరిమితం కావడంతో ఆస్ట్రేలియా 119 పరుగులకే ఆలౌటైంది. ఇండియా బౌలర్లలో వాషింగ్ టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టారు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా లకు తలో వికెట్ లభించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్, మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు ఓపెనర్లు శుభమాన్ గిల్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పవర్ ప్లే లో పరుగుల వేగం తగ్గింది. దీంతో తొలి 6 ఓవర్లలో 49 పరుగులు రాబట్టి పర్వాలేదనిపంచింది. తొలి వికెట్ కు 55 పరుగులు జోడించిన తర్వాత అభిషేక్ శర్మ (28) భారీ షాట్ కు ప్రయత్నించి జంపా బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ దశలో గిల్ కు జత కలిసిన శివమ్ దూబే టీమిండియా ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు 32 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టు భారీ స్కోర్ కు బాటలు వేశారు. దూబే ఔటైనా సూర్య, గిల్ కలిసి పర్వాలేదనిపించారు. భారీ స్కోర్ ఖాయమనుకుంటే ఒక్కసారి కుదేలయ్యారు. హాఫ్ సెంచరీకి సమీపంలో ఉన్న గిల్ ను ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేస్తే.. వెంటనే సూర్యను బార్ట్ లెట్ పెవిలియన్ కు చేర్చాడు. మూడో టీ20లో సత్తా చాటిన జితేష్ శర్మను జంపా కేవలం 3 పరుగులకే ఔట్ చేశాడు. తిలక్ వర్మ కూడా సింగిల్ డిజిట్ కే ఔట్ కావడంతో ఇండియా 136 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చివర్లో అక్షర్ పటేల్ (21) కొన్ని మెరుపులు మెరిపించి జట్టు స్కోర్ ను 160 పరుగుల మార్క్ కు చేర్చారు.

# దూబే పవర్‌కు కనిపించని బంతి.. కొడితే స్టేడియం బయట పడింది



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్ రౌండర్ శివమ్ దూబే పవర్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున భారీ సిక్సర్లతో విరుచుకుపడే దూబే.. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో ఒక బిగ్ సిక్సర్ కొట్టి ఆశ్చర్యానికి గురి చేశాడు. జంపా వేసిన ఇన్నింగ్స్ 10 ఓవర్ రెండో బంతిని దూబే భారీ సిక్సర్ కొట్టాడు. ఈ లెగ్ స్పిన్నర్ వేసిన ఫ్లయిటేడ్ డెలివరీని దూబే స్ట్రెయిట్ గా కొట్టడంతో బంతి ఏకంగా స్టేడియం ధాటి బయట పడింది. 117 మీటర్లు వెళ్లిన ఈ సిక్సర్ కు స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు షాకింగ్ కు గురయ్యారు. బంతి స్టేడియం ధాటి వెళ్లడంతో కొత్త బంతితో మ్యాచ్ ను కొనసాగించారు. ఈ మ్యాచ్ లో దూబే మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్ తో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. మ్యాచ్ విషయానికి వస్తే ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో టీమిండియా బ్యాటింగ్ లో పర్వాలేదనిపించింది. మొదట బ్యాటింగ్ చేసి ఒక మాదిరి స్కోర్ కే పరిమితమయ్యారు. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. చివర్లో అక్షర్ పటేల్ 22 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్,మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది.

# ప్రపంచకప్ విజేతలకు టాటా కానుక.. ఒక్కొక్కరికీ సరికొత్త సియెర్రా కారు



- ప్రపంచకప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు అరుదైన గౌరవం
- జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రా కారు బహుమతి
- త్వరలో విడుదల కానున్న కారు మొదటి బ్యాచ్‌ను క్రీడాకారిణులకు కేటాయింపు
- మహిళా జట్టును అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మీరు దేశ యువతకు ఆదర్శమంటూ రాష్ట్రపతి ప్రశంస

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలతో పాటు కానుకల వర్షం కురుస్తోంది. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ జట్టులోని ప్రతి క్రీడాకారిణికి తమ సరికొత్త 'టాటా సియెర్రా' ఎస్‌యూవీని బహుమతిగా అందిస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో మార్కెట్లోకి రానున్న ఈ వాహనం మొదటి బ్యాచ్‌ను పూర్తిగా మహిళా జట్టుకే కేటాయించడం విశేషం.ఈ సందర్భంగా టాటా మోటార్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. "లెజెండ్స్ మీట్స్ లెజెండ్స్. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన ప్రపంచకప్ విజయాన్ని పురస్కరించుకుని, జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రాను బహుమతిగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. క్రీడాకారిణులందరికీ టాప్-ఎండ్ మోడల్ కార్లను అందించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రపంచకప్ విజేతలు**

మరోవైపు ప్రపంచకప్ విజేతలు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రీడాకారులందరి సంతకాలతో కూడిన జెర్సీని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ప్రపంచకప్ ట్రోఫీని కూడా రాష్ట్రపతికి చూపించారు. భారత జట్టును అభినందించిన ద్రౌపది ముర్ము, వారు చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని యువతరానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. "ఈ జట్టు యావత్ భారతదేశానికి ప్రతిబింబం. విభిన్న ప్రాంతాలు, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చినా వారంతా ఒక్కటే 'టీమ్ ఇండియా' అని రాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేసింది. కాగా, ఈ జట్టు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసిన విషయం తెలిసిందే. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, భారత మహిళల జట్టు తమ మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!





చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ.అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.కేటుగాడు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాందిని కలర్ ఫోటో సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత సమ్మతమే, గామి వంటి చిత్రాలలో నటించిన ఈమె విశాఖపట్నంలో పుట్టి బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ ఆరంభించిన ఈమె.. షార్ట్ ఫిలిమ్స్ క్వీన్ అనే బిరుదును కూడా దక్కించుకుంది. 1991 అక్టోబర్ 23న జన్మించిన చాందిని షార్ట్ ఫిలిమ్స్ ద్వారానే తన నటనను ప్రూవ్ చేసుకొని ఇప్పుడు హీరోయిన్ గా చలామణి అవుతుంది. ఇక త్వరలో రాబోతున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com